దళితులు సంఘటితం కావాలి

హిమాయత్‌నగర్, మార్చి 24: దేశంలోని దళితులు సంఘటితమై హక్కులు సాధించు కోవాలని మాల మహానాడు రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు నక్కా దేవేందర్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ తెలిపారు. దళిత బహుజన పార్టీ నుంచి పోటీలో ఉండే అభ్యర్థులకు పార్లమెంట్ ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లోని డీబీపీ కార్యాలయం లో పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణ స్వరూప్‌తో వారు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా దేవేందర్‌రావు మాట్లాడుతూ.. దళితుల సంక్షేమాన్ని విస్మరించిన బీజేపీ ప్రభుత్వాన్ని అంతం చేయాల్సిన సమయం ఆసన్నమైందనని అన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడంతో పాటు రాజ్యాధికార సాధన కోసం సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

బీజేపీ నాయకుల విస్తృతస్థాయి సమావేశం

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 24: రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త కష్టపడి పని చేయాలని మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని టీఎల్ఎం గార్డెన్స్‌లో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు అడికే జనార్దన్ ఆధ్వర్యంలో కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త అహర్నిశలు కృషి చేయాలని కార్పొరేటర్ అన్నారు. ఈనెల 31న జరగబోయే రాజేంద్రనగర్ అసెంబ్లీ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ ఇన్‌చార్జి టి.అంజన్‌కుమార్‌గౌడ్, సహ ఇన్‌చార్జి దుగ్గల లక్ష్మినారాయణ, రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమొన్నీ మల్లేశ్‌యాదవ్, రావుల భాస్కర్, సురేశ్‌ముదిరాజ్, జోగి రవి, జగన్, బుచ్చిరెడ్డి, సంతుగైడ్, బి.నర్సింహ, నవారు మురళీధర్‌రెడ్డి, ఉడుత లక్ష్మి, పాండుయాదవ్, కొప్పుకుల బాబా, మాజరుద్దీన్, శ్రీనివాస్, వినయ్, రమణ, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

- ప్రేమ్‌నగర్‌లో ముగ్గులతో అలంకరించిన మహిళలు
- స్వచ్ఛత కార్యక్రమంపై పలు ప్రాంతాల్లో ఇంటింటికీ చైతన్యం

ప్రేమ్‌నగర్ అంబేద్కర్ కమ్యూనిటీహాల్ వద్ద ముగ్గులు వేసిన మహిళా సమాఖ్య సభ్యులు

బంజారాహిల్స్, మార్చి 24: బంజారాహిల్స్ డివిజన్ పరిధిలోని ప్రేమ్‌నగర్ అంబేద్కర్ కమ్యూనిటీహాల్ వద్ద అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాన్ని మహిళా సమాఖ్య సభ్యుల ఆధ్వర్యంలో శుభ్రం చేశారు. ముగ్గులతో అలంకరించారు. స్థానికంగా కొందరు చెత్తాచెదారాన్ని తీసుకవచ్చి ఇక్కడ వేస్తున్నారని, వారిని అడ్డుకోవడంతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చూసే బాధ్యతను మహిళా సమాఖ్యలకు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. చెత్తను స్వచ్ఛ ఆటోలోనే వేయాలని, రోడ్డుపై వేయెద్దని మహిళా సమాఖ్య నాయకురాలు గట్టుపల్లి జ్యోతి పేర్కొన్నారు.

స్వచ్ఛతపై ఇంటింటికీ అవగాహన..

ఖైరతాబాద్: వివేకానంద సేవాసమితి, లేక్ వ్యూ పార్క్ వాకర్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఖైరతాబాద్‌లో స్వచ్ఛతపై ఇంటింటికీ అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ తడి, పొడి చెత్త నిర్వహణ సక్రమంగా చేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. లేక్ వ్యూ పార్కులో డ్రైనేజీ నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు ఉదయ్‌భాస్కర్, బాక్సర్ అశోక్, సురేందర్, ప్రేమ్‌కుమార్, ధర్మరాజు, పరమేశ్, గోవింద్, నర్సింగ్, సంజీవ్, నాగేశ్, చిట్టి, శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రత అందరి బాధ్యత..

మైలార్‌దేవ్‌పల్లి: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని జీహెచ్ఎంసీ శానిటేషన్ విభాగం అధికారులు సూచించారు. ఆదివారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బాబుల్‌రెడ్డినగర్‌లో వన్ వీక్ యాక్షన్ ప్లాన్ ఫర్ జీవీపీ ఎలిమినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎస్‌హెచ్‌జీ మెంబర్స్, ఎస్ఎఫ్ఏలు, స్వచ్ఛ ఆటో డ్రైవర్లు, శానిటేషన్ సిబ్బంది, ప్రజలతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రజలు చెత్తచెదారాలను రోడ్లకు ఇరువైపుల, ఖాళీ ప్రదేశాల్లో పడేయొద్దని అన్నారు. చెత్త సేకరణ కార్మికులకు అందించాలన్నారు. శానిటేషన్ జవాన్లు, ఎస్ఎఫ్ఏలు ఓపెన్ పాయింట్లలను వంద శాతం ఎలిమినేట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఉదయ్ భాస్కర్, బాక్సర్ అశోక్, సురేందర్

ఎర్త్ అవర్‌తో 15000 విద్యుత్ యూనిట్లు ఆదా

జూబ్లీహిల్స్, మార్చి 24 : యూసుఫ్‌గూడ ప్రథమ పటాలంలో ఆదివారం ఇంటర్నేషనల్ వరల్డ్ ఎర్త్ డే నిర్వహించారు. కమాండెంట్ పి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఎర్త్ అవర్ నిర్వహించిన బెటాలియన్ సిబ్బంది ఒక గంట సేపు విద్యుత్ వాడకాన్ని నిలిపివేశారు. ఇందులో భాగంగా సుమారు రూ.1.10 లక్ష విలువైన 15వేల యూనిట్లు ఆదా చేసినట్లు ప్రకటించారు. ఎర్త్ అవర్‌లో పాల్గొన్న అధికారులను, సిబ్బందిని కమాండెంట్ మురళీకృష్ణ అభినందించారు.

ఫస్ట్ బెటాలియన్‌లో విద్యుత్ ఉపకరణాలకు సరఫరా నిలిపివేస్తున్న కమాండెంట్ మురళీకృష్ణ

క్రీడాకారులకు సహకారం అందించాలి

హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో బహుమతులు ప్రదానం చేస్తున్న ఈటీ నరసింహ

హిమాయత్‌నగర్, మార్చి 24: రాష్ట్రంలోని క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సహం అందించి, క్రీడారంగానికి అధిక నిధులు కేటాయించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈటీ నరసింహ, నగర కార్యదర్శి ఎస్.ఛాయదేవి కోరారు. భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడోత్సవాల్లో విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం ఆదివారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు క్రీడా నైపుణ్యంను పెంచుకోవాలన్నారు. మతోన్మాద రాజకీయాల వైపు యువతను మళ్లించే పార్టీలకు గుణపాఠం చెప్పడంతో పాటు అన్ని మతాలు, కులాలు సమానమేనని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, నాయకులు ఆర్.బాలకృష్ణ, ఎన్.శ్రీకాంత్, షేక్ మహమూద్, మాజీద్, అనిల్, మహేశ్, భాస్కర్, శరత్, సజ్జద్ తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ ఎంపీగా పద్మారావును గెలిపిస్తాం

సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావును అభినందిస్తున్న మన్నె గోవర్ధన్‌రెడ్డి, కవితారెడ్డి

శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు

బంజారాహిల్స్, మార్చి 24: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన టి.పద్మారావుగౌడ్‌ను సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి గెలిపిస్తామని ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి అన్నారు. నిరంతరం పేదలకు అండగా నిలుస్తున్న బీసీ నేత పద్మారావుకు మెజార్టీ సాధించి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కానుకగా అందిస్తామని పేర్కొన్నారు. ఆదివారం పద్మారావును మన్నె గోవర్ధన్‌రెడ్డి, వెంకటేశ్వరకాలనీ కార్పొరేటర్ మన్నె కవితా రెడ్డి తదితరులు కలిసి ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా మన్నె గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ టికెట్ మీద గెలిచి, పదవులు పొంది, పార్టీని మోసం చేసిన వారికి తగిన గుణపాఠం చెప్పాలని ఖైరతాబాద్ నియోజకవర్గ ప్రజలు నిర్ణయించుకున్నారని పేర్కొన్నారు. ఎట్టిపరిస్థితుల్లో వెనక్కి తగ్గేదే లేదని, భారీ మెజార్టీతో పద్మారావును గెలిపించుకునేందుకు శ్రమిస్తామని అన్నారు.


పద్మారావును సత్కరిస్తున్న గజ్జెల ఆనంద్, శ్రీనివాస్ తదితరులు

పద్మారావుకు శుభాకాంక్షలు...

ఖైరతాబాద్: సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను ఖైరతాబాద్‌కు చెందిన బీఆర్ఎస్ నేతలు గజ్జెల ఆనంద్, శ్రీనివాస్, రాకేశ్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు ఎంపీ స్థానం కేటాయించడాన్ని హర్షిస్తూ శాలువాతో సత్కరించారు. పద్మారావుగౌడ్‌ను సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానంలో భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.

ఆకట్టుకున్న భరతనాట్యం..

వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో పలువురు నృత్యకారులు తమ ప్రదర్శనలతో అలరించారు. ఇందులో భాగంగా ఐశ్వర్య వల్లి తన శిష్య బృందంతో ప్రదర్శించిన భరతనాట్య నృత్యాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ప్రదర్శనల్లో నృత్యకారులు ఆరాధ్య, ప్రవళిక, తన్వీ, శ్రిష్టి, సాహితి, కుసుమితలు పుష్పాంజలి, గరుడ గమనా అంశాలను ప్రదర్శించి అలరించారు. – కొండాపూర్, మార్చి 24

కాంగ్రెస్ శంషాబాద్ మున్సిపల్ ఉపాధ్యక్షుడిగా నర్సింహయాదవ్

నియామకపత్రం అందుకుంటున్న నర్సింహ

శంషాబాద్ రూరల్, మార్చి 24: కాంగ్రెస్ పార్టీ శంషాబాద్ మున్సిపల్ ఉపాధ్యక్షుడిగా బాత్కు నర్సింహయాదవ్‌ను నియామకమయ్యారు. పార్టీ ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్, మున్సిపల్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ ఆదివారం నియామకపత్రం అందజేశారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నర్సింహయాదవ్‌ను నియమించిన్నట్లు వారు తెలిపారు. నర్సింహయాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు అందేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం.పరమేశ్, ఆర్.జగన్, బొబ్బిలి కిష్టయ్య, తుప్పర ఆశోక్, రాకేశ్‌గౌడ్, అంకిత్, కులకర్ణి, గనిభాయ్, మనితో పాటు పలువురు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగం

విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేస్తున్న జేకేఏఐ డైరెక్టర్ శాంసన్

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 24: ఆత్మరక్షణకు కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని జపాన్ కరాటే అసోసియేషన్ చీఫ్ రాపోలు సుదర్శన్ అన్నారు. ఆదివారం విద్యానగర్‌లో నిర్వహించిన బెల్టుల ప్రదానోత్సవ కార్యక్రమంలో జేకేఏఐ బోర్డు డైరెక్టర్ శాంసన్‌తో కలిసి ఉత్తమ ప్రతిభకనబరిచిన మధుబన్‌కాలనీ శ్రీగాయత్రీ టెక్నో స్కూల్ విద్యార్థులకు బెల్టులను ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే కరాటేలో మంచి ప్రతిభను కనబర్చాలని అన్నారు. నేదురి శ్రీనివాస్ కరాటే అకాడమీ నుంచి 10 మంది విద్యార్థులు కరాటేలో ఉత్తమ ప్రతిభకనబరిచినందుకు కరాటే మాస్టర్ శ్రీనివాస్‌ను అభినందించారు. కార్యక్రమంలో అకాడమీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'కొత్త రిజిస్ట్రేషన్లు చేపట్టొద్దు'

కొండాపూర్, మార్చి 24: గచ్చిబౌలిలోని డైమండ్‌హిల్స్ ప్లాట్లకు సంబంధించి పాత రిజిస్ట్రేషన్లను రద్దు చేయకుండా కొత్త రిజిస్ట్రేషన్లు చేపట్టవద్దని హై కోర్టు ఆదేశించినట్లు అసోసియేషన్ సభ్యులు ఆదివారం గచ్చిబౌలిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. డైమండ్‌హిల్స్ లేఅవుట్‌లో 30 ఏండ్ల క్రితం ప్లాట్లు కొనుగోలు చేశామని, చట్టపరంగా కొనుగోలు చేసిన స్థలాలు మావంటూ కొంతమంది ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కొంతమంది పాత రిజిస్ట్రేషన్లు ఉన్నప్పటికీ, డబుల్ రిజిస్ట్రేషన్లకు పాల్పడుతున్నారన్నారు. గతంలో చేసిన రిజిస్ట్రేషన్లను రద్దు చేయకుండా చేసేకొత్త రిజిస్ట్రేషన్లు చెల్లవని హైకోర్టు తేల్చిచెప్పినట్లు తెలిపారు. సమస్యలను పరిష్కరించి ఇండ్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చేలా సంబంధిత శాఖల అధికారులతోపాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేయనున్నట్లు సభ్యులు తెలిపారు.

చెలరేగిన మంటలు..

దుండిగల్: నిజాంపేట్ శ్రీరాంకుంట ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో ఆదివారం రాత్రి అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తులు సిగరేట్ తాగి ఆర్పకుండా చెత్తలో పడేయడంతో మంటలు అంటుకు ని చెలరేగాయి. గుర్తించిన స్థానికులు మంటలను ఆర్పివేశారు.

భక్తిశ్రద్ధలతో మట్టల ఆదివారం వేడుకలు

- పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన క్రైస్తవ సోదరులు
- శాంతి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు

ప్రార్థనలు నిర్వహించేందుకు వెళ్తున్న క్రైస్తవ ప్రతినిధులు, భక్తులు

బంజారాహిల్స్, మార్చి 24: క్రైస్తవులు మట్టల ఆదివారం వేడుకలు బంజారాహిల్స్ రోడ్ నం. 12లోని షరోన్ చర్చిలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఏసుక్రీస్తు జెరుసలేం పట్టణానికి వచ్చిన సందర్భంగా ప్రజలు వారికి స్వాగతం పలుకుతూ జరుపుకునే మట్టల ఆదివారం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాస్పెల్ టీవీ అధినేత శామ్యూల్, ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు, పీసీసీ సెక్రటరీ ఎజికల్ తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్ చర్చి ఆధ్వర్యంలో

ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న చిన్నారులు

ఎర్రగడ్డ: బోరబండలోని సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్ చర్చి ఆధ్వర్యంలో మట్టల ఆదివారం ఘనంగా నిర్వహించారు. చర్చి నుంచి స్వరాజ్‌నగర్ మీదుగా బోరబండపుర వీధుల్లో క్రైస్తవులు ఊరేగింపు నిర్వహించారు. దారి పొడవునా యేసు నామస్మరణ, ప్రార్థనా గీతాలు ఆలపిస్తూ ముందుకు సాగారు. ఏటా గుడ్‌ఫ్రైడేకు ముందు చర్చి ఆధ్వర్యంలో మట్టల ఆదివారం ఆనవాయితీగా వస్తున్నది. ఫాదర్ శాంతమూర్తి, విక్టర్, రాబిన్, జాకబ్, యుజిన్, క్లెమెంట్, ఎడ్వర్డ్, లారెన్స్, విజయ్, అలెక్స్, జాన్, అల్‌ఫోన్స్, ఎన్.విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మట్టల వేడుక..

ఖైరతాబాద్: ఖైరతాబాద్‌లోని లేమెన్స్ ఎవాంజికల్ ఫెలోషిప్ చర్చిలో ఆదివారం మట్టల పండుగ జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులు భక్తి గీతాలు ఆలపించారు. బ్రదర్ అబ్రహం, బ్రదర్ జేకబ్ రాజ్ మట్టల వేడుల ప్రత్యేకను వివరించారు.

వాసవి క్లబ్ సేవలు ఎంతో గొప్పవి

మణికొండ, మార్చి 24: మణికొండ వాసవి క్లబ్ జిల్లా వి102ఏ కేబినెట్ సమావేశాలు ఘనంగా జరిగాయి. కాచిగూడ వైశ్య హాస్టల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గవర్నర్ సూరిశెట్టి నర్సింహగుప్త, ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షుగు ఎ.రాములు హాజరైయ్యారు. వారు మాట్లాడుతూ.. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ వాడకట్టు విజయ్‌కుమార్, కోశాధికారి ఇరుకుల పద్మజ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మల్లిపుల్ పాండురంగయ్య, పాస్ట్ గవర్నర్లు విశ్వనాథం నాగేశ్, ఎర్రమళ్ల శ్రావణ్, విట్టదురయ్య, బాదం కళావతి, చంద్రమౌళిగుప్తా, రీజియన్ చైర్ పర్సన్ నవీన్‌కుమార్, మణికొండ క్లబ్ అధ్యక్షులు వంశీకృష్ణ, కార్యదర్శి యశ్వంత్, కోశాధికారి శిరీష, జోన్ చైర్మన్ నిరీష, రామ్‌నరేశ్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు

'ప్రజా సంక్షేమమే ధ్యేయం'

మణికొండ, మార్చి 24: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని సెంట్రల్ జిల్లా ఇన్‌చార్జిటి.అంజన్‌కుమార్‌గౌడ్, మణికొండ మున్సిపలిటీ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు సి.బీరప్ప అధ్యక్షతన విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. పలు అంశాలపై చర్చించి నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. వచ్చే నెలలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో బూత్‌స్థాయి నుంచి పార్టీ బలోపేతం కృషి చేయాలని సూచించారు. కేంద్రంలోని మోదీ ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికీ అందేలా చూడాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, నాయకులు జోగి రవి, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు పి.సత్యనారాయణ, కౌన్సిలర్స్ శ్రీకాంత్‌స్వామి, వందన, శ్వేత, కోశష్టన్ సభ్యులు సిద్ధప్ప, లక్ష్మి, ఎం.రాఘవరెడ్డి, ఇందిర, శంకర్ సింగ్, వేణు, నర్సింగ్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, నర్సయ్యచారి పాల్గొన్నారు.

డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి

వీకర్‌సెక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి అనంతరం నాయకులు

ఎర్రగడ్డ, మార్చి 24: బోరబండకు చెందిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డివిజన్ వీకర్‌సెక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం పుష్పాంజలి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వడ్డెమన్ విజయకుమార్‌తో పాటు పలువురు బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఏడీ మధు మాట్లాడుతూ.. 80 వారాలుగా ప్రతి ఆదివారం పుష్పాంజలి కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మధుతో పాటు ఏడీ నవీన్, వెంకటాద్రి, శివ, విష్ణు, వెంకటేశ్, కేశవులు, కురుమయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. మోతీనగర్ చౌరస్తాలోని బాబాసాహెబ్ విగ్రహానికి కూడా అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ బోరబండ డివిజన్ అధ్యక్షుడు బొట్టుశివ, ప్రధాన కార్యదర్శి గోపాస్ దశరథ్ తదితరులు పూలమాలలు వేశారు.

'ఆస్తిపన్ను వివాదాలు పరిష్కరించుకోవాలి'

జూబ్లీహిల్స్, మార్చి 24: ఆస్తిపన్ను వివాదాలను ప్రాపర్టీ ట్యాక్స్ పరిష్కార వేదికలో పరిష్కరించుకోవాలని యూసుఫ్‌గూడ డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్ పేర్కొన్నారు. ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ వేదికలో భాగంగా మార్చి 31న చివరి ఆస్తిపన్ను పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆదివారం జీహెచ్ఎంసీ 19వ సర్కిల్ కార్యాలయంలో వేదిక నిర్వహించి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ క్యాంప్‌లో వివాదాల పరిష్కారంతో పాటు వన్ టైమ్ సెటిల్‌మెంట్ ఆఫర్‌లో 2022-23 వరకున్న ఎరియర్స్‌పై 90 శాతం వడ్డీ మాఫీ పథకం వర్తింపజేశారు. బకాయి ఉన్నవారు ఆస్తిపన్ను ఒకేసారి చెల్లించాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆస్తిపన్ను కేవలం 10 శాతం వడ్డీతో బకాయి చెల్లించాలని కోరారు.

పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరైన అధికారులు, వినియోగదారులు

లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

ఖైరతాబాద్, మార్చి 24: తెలంగాణ రాష్ట్రంలోని లింగాయత్‌ల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయమని రాష్ట్ర వీరశైవ లింగాయత్, లింగబలిజ సంఘం అధ్యక్షుడు పట్లోళ్ల సంగమేశ్వర్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. లింగాయత్‌లకు ఎలాంటి వృత్తి లేదని, ఆర్థికంగా వెనుకబాటులో ఉన్నారన్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన కార్పొరేషన్‌కు ప్రతి యేటా వెయ్యి కోట్లు కేటాయించాలని కోరారు. అలాగే స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదువుల్లో అవకాశం కల్పించాలన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు దామోదరం రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ సురేశ్ షెట్కార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి దినేశ్ పాటిల్, కోశాధికారి రాచప్ప, కేంద్ర కమిటీ సభ్యులు శెట్టి శివకుమార్, నాయకులు ఎ.మధుసూదన్, శివకుమార్, శ్రావణి, విద్యుల్లత తదితరులు పాల్గొన్నారు.తదితరులు

సమావేశంలో మాట్లాడుతున్న సంగమేశ్వర్

మణికొండలో చలివేంద్రం ప్రారంభం

మణికొండలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి

మణికొండ, మార్చి 24: చలివేంద్రాలతో ప్రజల దాహార్తిని తీర్చడం గొప్ప విషయమని మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని లాలమ్మ గార్డెన్స్ దిలీప్ సూపర్ మార్కెట్ వద్ద మణికొండ ప్రైమరీ స్కూల్ విశ్రాంత టీచర్ మల్లయ్య చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని కె.నరేందర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు సి.బీరప్ప, డి.రాజేశ్, వేణుమాధవ్ తదదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజంతోనే ఆరోగ్య భారత్ సాధ్యం

రాంకోఠిలోని కచ్చి భవన్‌లో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును ప్రారంభిస్తున్న కిషన్‌రెడ్డి

హిమాయత్‌నగర్, మార్చి 24: ఆరోగ్యవంతమైన సమాజంతోనే ఆరోగ్య భారత్ సాధ్యమవుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాంకోఠిలోని కచ్చి భవన్‌లో క్యాన్సర్ స్క్రీనింగ్, వైద్య పరీక్షల క్యాంపును ఆయన ఆదివారం ప్రారంభించారు. సమాజంలోని ప్రతి పౌరుడు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి గ్రామీణ ప్రాంతాల్లో క్యాంపులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బీబీ పాటిల్, బీజేపీ నాయకులు ప్రేమ్ సింగ్ రాథోడ్, పందిర్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.